
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 19 మార్చి 2024




గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు

నెల్లూరు: 'హైరిస్క్ గర్భిణులను తొలిదశలోనే గుర్తించి వారి అనారోగ్యానికి ప్రధాన కారణాలైన రక్తహీనత, మధుమేహం, అధిక రక్తపోటు తదితర సమస్యలను గుర్తించి, వాటిని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం తోపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య సూ చనలు చేశారు. సోమవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన 'హైరిస్క్ గర్భవతుల ఆరోగ్య జాగ్రత్తల ప్రమాణాలు' అన్న అంశంపై జిల్లా వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పవర్ పాయింట్ ద్వారా గైనకాలజిస్టు సిహెచ్ కిరణ్ గర్భవతులకు అందించాల్సిన ప్రత్యేక ఆరోగ్యసేవలను వివరించారు. డిఐఒ డాక్టర్ శైలేశ కుమారి, శిక్షణ అధికారి డాక్టర్ పవన్‌రెడ్డి, డాక్టర్ కావ్య, డెమో శ్రీనివాసరావు ఉన్నారు.


మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ పెంచలయ్య

ప్రజా సమస్యల పరిష్కారంపై
సిపిఎం విస్తృత పోరాటాలు

ఎన్నికల్లో ఆదరించండి - సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు
ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం విస్తృత పోరాటాలు చేస్తూ నిరంతరం ప్రజల వెన్నంటే నిలుస్తున్న సిపిఎంను ఎన్నికల్లో ఆదరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో నగర నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థి బరిలో నిలువనుందున్నారు. గత కొన్ని రోజులుగా నగర నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో సిపిఎం బృందం పర్యటిస్తుంది. ఈ నేపథ్యంలో సోమవారం 53వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం, పోస్టాఫీసు వీధి, వాటర్ ట్యాంక్ వరకు ప్రాంతంలో సిపిఎం బృందం పర్యటించింది. ఈ పర్యటనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తాము ఈ డివిజన్ పెన్నానది సమీపంలో ఉన్నప్పటికీ స్థానిక ప్రజానీకానికి ప్రభుత్వం తాగేందుకు నీటిని సైతం సరఫరా చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, కార్పొరేషన్ కుళాయిలో సరఫరా చేస్తున్న నీరు రకరకాల రంగుల్లో వస్తున్నాయని, క్యాన్ వాటర్‌ను కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఈ ప్రభుత్వ హయాంలో వచ్చిందంటూ పర్యటన సమయంలో అనేక మంది స్థానికులు వాపోయారన్నారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు తమ సంపాదనలో కుటుంబ ఖర్చులు పోను మిగిలిన మొత్తం దాచుకొనేందుకు ప్రభుత్వ బ్యాంకు ఉండేదని, దానిని మరో ప్రాంతానికి తరలించడంతో తాము ఇబ్బందులకు గురౌతున్నామని, ప్రభుత్వ బ్యాంకును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని స్థానికులు కోరారు. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలతో సిపిఎంకు మంచి అనుబంధం కలిగి ఉందన్నారు. ఈ ప్రాంతాభివృద్ధికి సిపిఎం చేసిన కృషి ఎనలేనిదన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో నగర నియోజకవర్గ అభ్యర్థుల గెలుపులో ఈ ప్రాంత ప్రజల ఓట్లు ఎంతో కీలక భూమికను పోషించాయన్నారు. అయినప్పటికి గెలిచిన అభ్యర్థులు ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారన్నారు. ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసిన అనేక సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నా ప్రజలకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు 40 సంవత్సరాల అనంతరం నగర నియోజ కవర్గానికి సిపిఎం అభ్యర్థి పోటీ చేస్తున్నారంటే తమకు ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారన్నారు. సిపిఎం ఒక ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు, ఒక ప్రత్యామ్నాయ రాజకీయ సంస్కృతితో నగర నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో ముందుకు పోతుందన్నారు. సిపిఎం పార్టీని ఆదరించి, సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరావు, నగర కమిటీ సభ్యులు ఎం ప్రసాద్, నరసింహ, కత్తి పద్మ వేణు, గూడ్స్‌షెడ్ కార్మికులు, అల్లంపాటి శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రవి ఉన్నారు.


వార్డుల్లో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

వి.ఆర్ విద్యా సంస్థలను కొనసాగించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని వి.ఆర్ విద్యా సంస్థలను యథాతథంగా కొనసాగించేందుకు పోరాడాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ వినతిపత్రం అందజేసింది. సోమవారం 53వ డివిజన్ ప్రాంతంలో పర్యటిస్తున్న సిపిఎం బృందాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.నరేంద్ర,మెండ.శ్రీహర్ష మాట్లాడుతూ నగరంలో వందేళ్లకు పైగా చరిత్ర కలిగినటువంటి వి.ఆర్ విద్యాసంస్థలను తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని కోరారు. అదే విధంగా రానున్న ఎన్నికల సమయంలో పార్టీ ప్రకటించే మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చాలని కోరారు. ప్రస్తుతం వి.ఆర్ విద్యాసంస్థల ఆస్తులను పరిరక్షించేందుకు కషి చేసే వారు ఎవరూ లేరని 2019 గౌరవ సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు నిమిత్తం వి.ఆర్ విద్యాసంస్థల్లో ఎన్నికల జరిపి వెంటనే కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. వి.ఆర్ విద్యాసంస్థలను ప్రాంతీయ విద్యా కేంద్రాన్ని అనే సెంట్రల్ గవర్నమెంట్ సంస్థకు విఆర్ విద్యాసంస్థలు అప్పగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ
కలెక్టర్ ఎం. హరినారాయణన్



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు :
ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల పరస్పర సమన్వయం ముందుకు సాగాల్సిన అవస రముందని, రాజకీయ పార్టీల నాయకులు అధికార యంత్రాం గానికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు సహకరించాలని కోరారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వీరే..
ఏప్రిల్ 18న ఫామ్-1 విడుదల చేసి ఏ ఏ ప్రాంతాల్లో నామినేషన్లు స్వీకరిస్తామో తెలియజేసామన్నారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి తాను రిటర్నింగ్ అధికారిగా ఉంటానని కలెక్టర్ తెలిపారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, కావలి, ఆత్మకూరు నియోజకవర్గాలకు ఆర్‌డిఒలు, కోవూరు నియోజకవర్గానికి జాయింట్ కలెక్టర్, నగర నియోజకవర్గానికి మున్సిపల్ కమిషనర్, రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్‌డిఒ నెల్లూరు, సర్వేపల్లి నియోజకవర్గానికి స్పెషల్ కలెక్టర్ తెలుగు గంగ, ఉదయగిరి నియోజకవర్గానికి ఆత్మకూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటగిరి నియోజకవర్గానికి తిరుపతి సబ్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సెక్యూరిటీ డిపాజిట్ గా 25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి రూ 10 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు 50 శాతం మినహాయింపు ఉంటుం దన్నారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పూర్తి చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పులు, కొట్టివేతలు లేకుండా అన్ని ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు.

ఏప్రిల్ 18న నోటిఫికేషన్
అభ్యర్థులు భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల విత్ డ్రా ఉంటుందన్నారు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. జూన్ 6 తో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. సెక్షన్ 127 ఎ ప్రకారం అన్ని ప్రింటింగ్ ప్రెస్ ల నిర్వాహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార ముద్రణపై పబ్లిషర్ వి వరాలు ముద్రించాలని, అలాగే ప్రింటర్లు తాము ప్రింట్ చేసే ప్రచార అంశాలపై తెలియజే యాలన్నారు.

ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి
టివి ఛానళ్లు, సోషల్ మీడియా, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్ మొదలైన ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన మాధ్యమాలు ప్రసారం చేసే అభ్యర్థుల ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లను ప్రసారం చేసే ముందు ఎం సి ఎం సి కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిఆర్‌ఒ లవన్న, ట్రైన్ కలెక్టర్ సంజనాసింహ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి నుంచి మురళీధర్ రెడ్డి, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుంచి బాల సుధాకర్, సిపిఎం నుంచి అజయ్ కుమార్, పెంచల నరసయ్య, నగేష్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పెయిడ్ న్యూస్‌పై నిశిత పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు
ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ప్రసార మాధ్యమాలలో ప్రచురితమయ్యే పెయిడ్ న్యూస్‌ను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఎంసిఎంసి సభ్యులకు సూచించారు. సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న ఎం సి. ఎం.సి కమిటీ మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి సోమవారం సందర్శించి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎంసిఎం సి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిఎంసి సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఈ సారి పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా పై గట్టి నిఘా వుంచిందున అప్రమత్తంగా ఉండి పెయిడ్ న్యూస్ ను పర్యవేక్షించాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసార అనుమతి కోసం వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్లను ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఉన్నాయో లేదో పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ చేయాలన్నారు. సర్టిఫికేషన్ కోసం వచ్చే దరఖాస్తులను ఓ క్రమం ప్రకారం పరిశీలించి అనుమతి మంజూరు చేయాలన్నారు. అందుకనుగుణంగా రిజిస్టర్లు నిర్వ హిం చాలాన్నారు.ఎంసిఎంసి అనుమతి లేకుండా ప్రసారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా సెంటర్లో అందుబాటులో వుంచి సమాచారాన్ని మీడియా కు సమయానికి అందజేయా లన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి పి.నాగసాయి సూరి, డిఐపిఆర్ఓ కే.సదారావు, సీనియర్ పాత్రికేయులు వి. నరసింహులు, సోషల్ మీడియా ప్రతినిధి ఎస్. విక్రమ్ అహ్మద్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

శివరామకృష్ణకు 'ఇంటూరి' పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కనిగిరి రోడ్డులో కనమర్లపూడి శివరామక్రిష్ణ ఇంట్లో దొంగలు ప్రవేశించి బీభత్సం చేయడంతో పాటు దంపతులను కొట్టి గాయపరిచిన సంగతి తెలిసిందే. కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఆర్యవైశ్య నాయకులతో శివరామకష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి వివరాలు తెలుసుకొని అక్కడ నుంచే పోలీసు అధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా దుండగులను పట్టుకొని శివరామకష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని, పట్టణంలో శాంతిభద్రతలకు విగ్రహతం కలగకుండా చూడాలని గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. శివరామకష్ణ కుటుంబానికి అండగా ఉంటానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య నాయకులు కోట నరసింహం, చీదెళ్ల వేణు, కొత్తూరు వెంకట సుధాకర్ గుర్రం శ్రీను గుర్రం అల్లూరయ్య, పబ్బిశెట్టి వరదరాజు, కంకణాల వెంకటేశ్వర్లు, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, మురారిశెట్టి సుధీర్ తదితరులు ఉన్నారు.


పరామర్శిస్తున్న ఇంటూరి


బిజెపి కూటమిని ఓడించండి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు : కేంద్రంలో బిజెపి కూటమిని ఓడించి, ఇండియా కూటమిని గెలిపించాలని సిపిఎం గుడ్లూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమ వారం గుడ్లూరులో సిపిఎం సభ్యులు సమావేశం సీనియర్ నాయకులు మద్ది శెట్టి జాల య్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జి వెంక టేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందన్నారు. ఏ ఒక్కటినీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. నల్లధనం వెలికితీసి ప్రతి కుటుం బానికి 15లక్షలు అకౌంట్ లో జమచేస్తామని హామీనిచ్చారనాన్రు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రానికి, ప్రత్యేక హెూదా ఇస్తామన్నారు. విభజన హామీలను అమలు చేస్తామని చెప్పారు కానీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు.కేంద్రం హడాహుడిగా తెచ్చిన సి ఎ ఎ ను తిప్పికొట్టాలన్నారు. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఆప్, వి సి కె, తదితర పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి, ప్రజల ముం దుకు వస్తున్నాయనప్పారు. ఆ పార్టీలను ఆదరించాలన్నారు. సిపిఎం నాయకులు జి స్టాలిన్, ఎం. వెంకటేశ్వర్లు, దామా కష్ణయ్య, కుమర గిరి అంజయ్య, నెలకూరి తిరు పాలు, సుంకర విజయ లక్ష్మి, అర్. మాల్యాద్రి, పి. రామచంద్రయ్య , ఖాదర్ భాషా, జంగాల గోపాల్, దన్యాసి బాల కోటయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు

ఇంటింటి ప్రచారం

పజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం ఆయన సతీమణి సౌజన్య ఇంటింటా ప్రచారం కొన సాగిస్తున్నారు. సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని 26 వార్డు పామూరు బస్టాండ్ వద్ద నుంచి సౌజన్య ప్రచారం ప్రారంభించారు. స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ముందుగా బస్టాండ్ వద్ద గల అన్ని షాపులు, తోపుడుబండ్లు, చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటూరి నాగేశ్వరరావుకి ఓటు వేయాలని అభ్యర్థించారు. తర్వాత వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు అత్తింటి రత్తయ్య, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు నాయకులు పాండురంగారావు, మీనాక్షి, ద్రాక్షాయణి, దామా రాంబాబు, కల్లూరి వెంకటేశ్వర్లు, పరిటాల మాధవ, ఉన్నం కొండలరావు పాల్గొన్నారు.



జాతీయస్థాయి సాంకేతికత పోటీలలో
ప్రకాశం విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-కందుకూరు
జాతీయ స్థాయిలో ఒంగోలు పేస్ (అటానమస్) ఇంజనీరింగ్ కాలేజీ గత రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సాంకేతికగా పోటీలలో ప్రకాశం (అటానమస్) ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు రెండు విభాగాలలో ప్రథమ,ద్వితీయ స్థానాలను సాధించారని కాలేజీ అకడమిక్ ఇన్ ఛార్జి ఎస్.ఎన్.మీరావలి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను(మెరిట్ సర్టిఫికేట్) తమ విద్యార్థినులు అందుకున్నారు. మూడో సంవత్సరం ఇఇఇ విద్యార్థినులు అందుకున్నారన్నారు. మూడో సంవత్సరం విద్యార్థి నులు పైథాన్ లాంగ్వేజి ఆలంబనంగా రూపొందించిన ప్రాజెక్టు ఎక్స్ పోకు అర్ ధనూష, కే.వినోద్ లు ప్రధమ బహుమతి అందుకున్నారు.రూ 2500 ల నగదును కాలేజీ నిర్వాహకులు విద్యార్థుల బంద సభ్యుల అకౌంట్ కు జమ చేశారని మీరావలి హర్ష వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన టెక్నాలజీని వారు రూపొందించారు. మూడవ సం వత్సరం ఇఇఇ విద్యార్థులు టీ.సౌజన్యజీ.వి. శ్రావణీలు రూపకల్పన చేసిన శాండ్ బ్యాటరీ పత్ర విశ్లేషణ(పోస్టర్) ద్వితీయ బహుమతిని పొందారన్నారు. అలాగే మెకానికల్ విభాగం విద్యార్థులు నానో రోబో టెక్నోలజీ రూపొందించిన పత్ర విశ్లేషణలో రోబో కు ద్వితీయ బహుమతి లభించింది. పి.పకీరయ్య, లావణ్య,హారికలు దీన్ని రూపొందించారని మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ జి పున్నా రావు వెల్లడించారు. తక్కువ ఖరీదుతో అధిక ప్రతిభను ప్రదర్శించే రోబోను చేయడం విశేషమన్నారు. ఏ పోటీలలోనైనా తమదైన నైపుణ్యంతో ప్రకాశం విద్యార్థులు సాధిస్తున్న విజయాలు తమకు గర్వంగా ఉందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వారిని అభినందించారు. సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు తనను సంప్రదిస్తే బాగా రాణించి జాతీయస్థాయిలో ఐ. ఐ.టి, ఎన్.ఐ.టి.టి విద్యార్థులకు దీటుగా తీర్చి దిద్దుతానని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ విద్యార్థులకు అభయమిచ్చారు.



రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తా..
టిడిపి నేత ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఎలా వ్యవహరించాలో నిర్ణయం తీసుకొని రెండు, మూడు రోజుల్లో వెల్లడిసాత్నని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తెలిపారు. సోమవారం ఇంటూరు రాజేష్ తన కార్యాలయంలో ఆయన అభిమానులు, అనుచరులతో సమావేశం జరిగింది. ఇంటూరి రాజేష్ కందుకూరు నియోజకవర్గం నుంచి టిడిపి రెబల్ అభ్యర్థిగా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నట్లు గత నాలుగు రోజులుగా ప్రచారాన్ని ఆయన అభిమానులు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో తన అభిమానులు, అనుచరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారితో మాట్లాడే దానికి ముందు విలేక్ల సమావేశం నిర్వహించారు. తాను కందుకూరు నియోజకవర్గంలోటిడిపి బలపడేందుకు ఎంతో కృషి చేశానని చెప్పారు. పంచాయతీ ఎన్నికల సమయంలో టిడిపి తరపున అభ్యర్థులను పోటీ పెట్టించేందుకు తాను తీవ్రంగా కషి చేశానన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశానన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పదవి తనకు రాకపోయినా కార్యకర్తలను, తన నమ్ముకుని ఉన్న అభిమానులను విడిచి వెళ్లలేదన్నారు. తాను కందుకూరు టిక్కెట్ ఆశించానని రాకపోవడానికి కారణాలు ఏమిటో అర్థం కావటం లేదన్నారు. సర్వేలలో తాను ఎందుకు వెనకబడ్డానో మరోసారి గడపగడపకు వెళ్లి విచారించాల్సిన అవసరం ఉందన్నారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ విషయంలో పార్టీ అధిష్టానం మరోసారి తిరిగి సమీక్ష చేయాలని కోరారు. ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతావా అని విలేకరుల ప్రశ్నించగా తన అనుచరులతో మాట్లాడి నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు. తనతో ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, రూప్ కుమార్ యాదవులు చర్చించడం జరిగిందని టికెట్ విషయంలో మరోసారి ఆలోచన చేయాలని వారినడిగినట్లు ఆయన చెప్పారు. కందుకూరు నియోజక వర్గంలో ఇంటింటికి వేళి తాను ఎమి తప్పచేశానని అడుగుతానని చెప్పడం జరిగింది. విలేకరుల సమావేశంలో దివి రమేష్, పొడపాటి శ్రీనివాసరావు, ఆవుల నరసింహారావు ఉన్నారు.


మాట్లాడుతున్న ఇంటూరి రాజేష్

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో ఆర్యవైశ్యులు కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.వైసిపికి మూకుమ్మడిగా గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. పట్టణంలోని 20వ వార్డు నందావారి వీధిలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో చీదెళ్ల వేణుగోపాల్, గుర్రం అల్లూరయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు భారీ ఎత్తున పార్టీలోకి చేరగా నాగేశ్వర రావు వారందరికీ సాదరంగా ఆహ్వానం పలికారు. ఆర్యవైశ్య కుటుంబాలన్నీ ఒక్కతాటిపై నిలిచి, ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి కషి చేసేలా నిర్ణయం తీసుకున్నామని, ఇకనుంచి తెలుగుదేశం పార్టీతోనే తమ ప్రయాణమని వేణుగోపాల్, అల్లూరయ్య పేర్కొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ మీ కుటుంబాలలో తనను ఒక సభ్యుడిగా భావించి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, ఆర్యవైశ్య నాయకులు కొత్తూరు వెంకట సుధాకర్, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, కొత్త వెంకటేశ్వర్లు, కోటా కిషోర్, మోదడుగు శ్రీనివాసులు, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజులు, మురారిశెట్టి సుధీర్, ఇస్కాల మధు, ఉన్నారు.



యథేచ్ఛగా అక్రమ మైనింగ్ : సోమిరెడ్డి

పొదలకూరు : మండలంలోని మొగళ్లూరులో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా జరుగు తోందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆకస్మికంగా అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రాంతానికి వచ్చి, లోతైన గుంతలు, బ్లాస్టింగ్ ఆనవాళ్లతో ఉన్న అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని మీడియాకు చూపించారు. .వెంకటాచలం మండలంలో గ్రావెల్ నుంచి పొదలకూరు మండలంలో 3 చోట్ల బారీగా తెల్లరాయి దోపిడితో ఈ ఐదేళ్లలో కాకాణి గోవర్ధన్ రెడ్డి రూ.4 వేల కోట్లకు పైగా దోచేశాడని విమర్శించారు. టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి, నాయకులు బొమ్మి సురేంద్ర తలచీరు.మస్తాన్ బాబు, పట్టణాధ్యక్షుడు బొద్దు లూరు మల్లికార్జున నా యుడు, పులిపాటి.వెంకటరత్నం నాయుడు ఉన్నారు.



శాంతిభద్రతలపై అపోహలొద్దు

-'బుర్రా'పై కనిగిరి ప్రజలు కన్నెర్ర
-అందుకే కందుకూరు పలాయనం
-ఎంఎల్‌సి రాంభూపాల్‌రెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో శాంతిభద్రతలపై ప్రజలకు ఎలాంటి అపోహలొద్దని ఎంఎల్‌సి ఎంఎల్‌సి రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కందుకూరు టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో కలిసి మాట్లాడారు ఈ సందర్భంగా ఎంఎల్‌సి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ పెద్ద అవినీతి పరుడన్నారు. అక్రమాలు, భూకబ్జాలతో కనిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టి వందల కోట్లు దోచుకున్నాడని విమర్శిం చారు. ఇతని అరాచకాలు భరించలేక, మధుసూదన్ ను ఓడించి తీరుతామని అక్కడి ప్రజలు తిరగబడడంతో జగన్మోహన్ రెడ్డి కనిగిరిలో చెత్తను కందుకూరులో డంప్ చేశారన్నారు. బుర్రా మధుసూదన్ వ్యవహార శైలి కారణంగా కందుకూరులో రాజకీయ వాతావరణం కలుషితమయ్యే ప్రమాదముందని, శాంతిభద్రతలు అదుపు తప్పుతాయని హెచ్చరించారు. సౌమ్యుడు, అందరివాడు, స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావు కావాలో... స్థానికేతరుడు, అక్రమార్కుడైన మధుసూదన్ కావాలో విజ్ఞులైన కందుకూరు ప్రజలు ఆలోచించి తీర్పునివ్వాలని కోరారు. ఇంటూరి నాగేశ్వరరావు గత రెండేళ్ల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారన్నారు. కందుకూరు నియోజకవర్గం లోని రెడ్డి సోదరులు ఒక్కసారి ఆలోచించించాలన్నారు. జగన్ చుట్టూ ఉన్న నలుగురైదుగురు రెడ్లకు తప్ప మిగతా వారికి ఆయన చేసింది ఏమీ లేదన్నారు. 'నా బీసీలు అంటూనే టికెట్ల విషయంలో బీసీలను నిలువునా మోసం చేశాడన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కనిగిరిని దోచుకున్న ఘనుడు బుర్రా మధుసూదన్. ఆయన అవినీతిపై అక్కడి ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటు న్నారన్నారు. తాను ఇన్‌ఛార్జిగా వచ్చిన రెండేళ్లలో శాంతిభద్రతలపరంగా కందుకూరులో ఎలాంటి సమస్య రాలేదన్నారు.తాను అందరితో ఫ్రెండ్లీ వాతావరణం కొనసాగించే తత్వం తదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో అభివద్ధి శూన్యమన్నారు. రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయన్నారు. ప్రజలు ఆలోచించి తీర్పునివ్వాల న్నారు. రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు అసెంబ్లీకి పోటీ చేయబోతున్న ఇంటూరి నాగేశ్వరరావు ఇద్దరూ మచ్చలేని నాయకులని కొనియాడారు. అటువైపు పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి, మధుసూదన్ యాదవ్ ఇద్దరూ అక్రమార్కులేనన్నారు. ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దా మా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి రాంభూపాల్‌రెడ్డి

ఆకట్టుకున్న కళా ప్రదర్శన

ప్రజాశక్తి-కందుకూరు : గత రెండు దశాబ్ధాలో చరిత్రలో తనను విద్యార్థులంతా డాడి అని పిలుస్తారని, దానిని నిలబెట్టుకోవడానికి తాను అహర్నిశలు కషి చేస్తానని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థినులకు అభయమిచ్చారు. కాలేజీ బాలికల హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.హైదరాబాద్ నుంచి బుల్లితెర యాంకర్లు నటులు శరత్, సౌమ్య ఈ కార్యక్రమానికి వచ్చారు. విద్యార్థినుల కల్చరల్ ప్రోగ్రామ్స్ లో అడుగడుగునా వారందించిన ప్రోత్సాహం ఎనలేనిదని హాస్టల్ ఇన్ ఛార్జి ఎస్.ఎన్. మీరావలి అభినందించారు. వారు మాట్లాడుతూ ఒంగోలులో ప్రముఖుల సిఫార్సుతో కార్యక్రమానికి వచ్చామని,అయితే వేలాది విద్యార్థినులు హాస్టల్ ఉండటం విశేషం అన్నారు. వారు చేసిన సాంస్కతిక కార్యక్రమాలో కూడా సిటీ కాలేజీ విద్యార్థులకు ధీటుగా ఉన్నాయని వారు ప్రశంసించారు. టెక్నికల్ డైరక్టరు డాఎం కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ హాస్టల్ విద్యారులందరికీ నూరు శాతం ఉద్యోగ కల్పనను లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. హాస్టల్, హాస్టలేతర విద్యార్థులకు ఉద్యోగాల సాధనలో స్వల్ప తేడా ఉంటోందని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవికుమార్‌మాట్లాడారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ను కాలేజీ అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్.మీరావాలిని విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. హాస్టల్ వార్డెన్లు నరసమ్మ, విజయలక్ష్మి, రాజేశ్వరి లకు విద్యార్థినులు మెమొంటోలను బహుకరించారు.నర్సింగ్ కళాశాల నిర్వాహకురాలు డాక్టర్ విజయ శ్రీనివాస్ ఇందిరా దేవి మాట్లాడారు.



కంచర్ల రామయ్యను సన్మానిస్తున్న దృశ్యం

ముస్తాపురంలో పొగాకు బ్యారెన్ దగ్ధం

- సుమారు రూ.10 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ముస్తాపురం గ్రామం నాదెండ్ల సుబ్బారావు అనే రైతుకు సంబంధించిన పొగాకు బ్యారెన్ దగ్ధమైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు రూ.10లక్షల ఆస్తిమేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.10లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది బాధితులు వాపోయారు. డిసిపిల్ పొగాకు బోర్డు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ ఘటనా స్థలంలో పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సుబ్బారావు మాట్లాడుతూ తాము పొగాకుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, ఆదుకోని తనకు సహాయం చేయాలని ఆయన కోరారు.

మద్యం దుకాణంలో రూ.3.89 లక్షల చోరీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న మద్యం దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ చోటుచేసుకుంది. ఎనిమిద ముత్యాలపాలెం దుకాణంలో పనిచేసే సిబ్బంది ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో షాపును మూసివేసి నగదును బీరువాలో పెట్టి ఇంటికి వెళ్లారు. వాచ్‌మెన్ ఆరుబయట మెట్లపై పడుకున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి 1.30 గంటల అనంతరం దుకాణానికి పక్క వైపు ఉన్న గోడకు రంధ్రం చేసి ప్రవేశించి బీరువాను పగలగొట్టి అందులో ఉన్న రూ.3.89 లక్షల నగదును చోరీ చేశారు. ఉదయం వాచ్‌మెన్ గుర్తించి సిబ్బందికి తెలిపి, పోలీసులకు సమాచారం అందజేశారు. క్లూస్ టీం పోలీసులు దుకాణంలో పరిసరాల్లో పరిశీలించి కొన్ని ఆధారాలు సేకరించామన్నారు. కాగా ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో మండల కేంద్రమైన సంఘంలోని ఓ మద్యం దుకాణంలో మోటార్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడుతుండగా వాచ్‌మెన్ సమీపంలోని వారు గమనించి కేకలు వేయడంతో అక్కడ నుండి పరారయ్యారు. ఆ ముఠాయే ఆత్మకూరులోనే మద్యం దుకాణంలో చోరీకి పాల్పడి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

చోరీకి యత్నం

ప్రజాశక్తి-సంగం

సంగం బస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి చోరీయత్నం జరిగిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. దుండగులు మద్యం దుకాణం షట్టర్ పగుల గొట్టి లోపలికి ప్రవేశించే సమయంలో వాచ్‌మెన్ అప్రమత్తమవడంతో దుండగులు ఇన్నోవా కారులో పరారయ్యారు. చోరీ యత్నం సమయంలో షాపులో ఐదున్నర లక్ష నగదు ఉందని సిబ్బంది తెలిపారు. చోరీ జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న సిఐ రవి నాయక్, ఎసిఐ నాగార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు.

ఆన్‌లైన్ నమోదులో పారదర్శకత పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు

గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో పారదర్శకత పాటించాలని జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ డిపిఎం. రమేష్ పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సూపర్‌వైజర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భం దాల్చినప్పుడు నుంచి ఆ యువతి వివరాలను ఆన్‌లైన్‌లో తప్పక నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా బాలింతలు, శిశువుల నమోదు కూడా ఎప్పటికప్పుడు నమోదు చేయడమే కాకుండా వారికి సంబంధించిన వైద్యపరీక్షల వివరాలు కూడా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ విషయంలో ఎక్కడా కూడా నిర్లక్ష్యం పాటించకూడదు ఎక్కడైనా రక్తహీనతతో గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతుంటే అటువంటి వారి వివరాలను వైద్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎసిఐ. సహన, డిపిహెచ్ఎం మంజుల, ఇనమడుగు వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

24న ఆర్య వైశ్యులతో కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పరిచయ కార్యక్రమం పట్టణంలోని బృందావనం కాలనీలో సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతుందని కావలి ఆర్య వైశ్యులు తెలిపారు. పరిచయ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కావ్య క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా సోమవారం టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య నాయకులు మాట్లాడుతూ కావలి అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదన్నారు. భవిష్యత్‌లో క్రిష్ణారెడ్డి మనకు అన్ని రంగాల్లో తన సహాయ సహకారాలు విషయాలు ఒక ఇష్టాగోష్ఠిగా చర్చించేందుకు ఒక వేదికగా కలవాలని నిర్ణయించామన్నారు. వాసవి మాత ముద్దు బిడ్డలైన ఆర్య వైశ్యులు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



సుల్తాన్‌బాషా మృతదేహానికి నివాళులు

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాళెంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షేక్ సుల్తాన్ భాషా మృతదేహానికి సోమవారం ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే సుల్తాన్‌బాషా మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కృష్ణారెడ్డిపాళెంలో అనారోగ్యంతో ఇటీవల మరణించిన మాల్యాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారులు, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. మాల్యాద్రి కుటుంబానికి వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

ఆహార పొట్లాలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం విశ్వనాధరావు పేట పంచాయతీకి చెందిన డి.రోస్‌మేరీ ఇటీవల అనారోగ్యంతో మరణించింది వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు డి.అజయ్ సోమవారం బోగోలు మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి బిర్యాని ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ డైరెక్టర్ సింహాద్రి మాట్లాడుతూ అనాథలను, అభాగ్యులను గుర్తుపెట్టుకుని మంచి హృదయంతో వారికి ఆకలి తీర్చిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అజయ్ ఫ్రెండ్స్ యేటి జోసెఫ్, చార్లి, కమలాకర్, అజయ్ మిత్రబృందం, వారి కుటుంబ సభ్యులు, ఆదరణ కేంద్రంలోని సభ్యులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా గ్రావెల్ మాఫియా

ప్రజాశక్తి-కావలి

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా యథేచ్ఛగా గ్రావెల్ మాఫియా జరుగుతుందని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద బుడంగుంట, ఆములూరు, తిప్ప వద్ద యథేచ్ఛగా గ్రావెల్ తవ్వుతున్నందు వల్ల వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా బడుగువర్గాల భూముల్లో విచ్చల విడిగా తవ్వుకొని కోట్ల రూపాయిలు గడిస్తున్నారని తెలిపారు. అయినా సరే స్థానిక విఆర్‌ఒలు, తహశీల్దార్ పట్టించుకోవడం లేదన్నారు. గ్రావెల్ మాఫియా ఇంకా రెచ్చిపోతుందని తెలిపారు. ఆములూరులో 363 సర్వే నంబర్‌లో 300 ఎకరాలకు పైగా ధ్వంసం చేసి గ్రావెల్ ఎత్తుకొని అమ్ముకొంటున్నారని తెలిపారు. కౌరుగుంట దగ్గర 200 ఎకరాలు, తిప్ప దగ్గర 150 ఎకరాలు, బుడంగుంట దగ్గర 100 ఎకరాలు, కడనూతల చెరువులో యథేచ్ఛగా గ్రావెల్ తవ్వుతూ విచ్చలవిడిగా గ్రావెల్ మాఫియా కొనసాగిస్తున్నారని తెలిపారు. ట్రక్కులు కాలనీల్లో నడవడం వల్ల ఎస్‌సి ఎస్‌టిల కాలనీల్లో నిద్రలేకుండా ఉందని తెలిపారు. ప్రతి గ్రావెల్ తవ్వకం దారులను ప్రశ్నిస్తే తహశీల్దార్ పర్మిషన్ ఇచ్చారని చెబుతున్నారన్నారు. ఈ విధంగా పేదలకు భూపంపిణీకి పెట్టిన 1000 ఎకరాలు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ధ్వంసం చేశారని తెలిపారు. అయినా సరే ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినా లెక్క చేయడం లేదని తెలిపారు. ఎక్కడ గ్రావెల్ తవ్వినా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆ తహశీల్దార్ బాధ్యులు అవుతారని తెలిపారని తెలిపారు. ఇక నుండి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కోవూరు బాబు, సాల్మాన్, కాకి వెంకయ్య, జెడ్డా వాసు, బంగారయ్య, బుడంగుంట కాలనీవారు లక్ష్మయ్య, యువకులున్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

రూ.40వేలు నగదు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మొత్తం రూ.40వేలు నగదును వితరణ చేశారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని చెడమాల లక్ష్మమ్మ అనే గిరిజనురాలు ఇటీవల మృతి చెందారు. అదే వార్డు పరిధిలో పొంతగిరి పరంధామయ్య మృతి చెందారు. ఈ కుటుంబాలను పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఒక్కొక్కరికీ రూ.10వేలు వంతున మొత్తం రూ.20వేలు దాతృత్వం చేశారు. పదో వార్డు పరిధిలోని చలమల శంకర్ రెడ్డి, ఐదో వార్డు పరిధిలోని జెఆర్‌పేటలో ఇటీవల మృతి చెందిన పసుపులేటి గురవయ్య కుటుంబాన్ని పరామర్శించి ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మొత్తం రూ.20వేలు దృత్వం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు టైలర్స్ అసోసియేషన్ నాయకులు, పలువురు లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్య అన్నదాత కంచిపరమేశ్వర్ రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, ఇతర ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు


కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎక్కడా కూడా రాజకీయ పార్టీల నాయకుల హోర్డింగులు, పోస్టర్లు, జెండాలు లేకుండా తమవంతుగా సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండి ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే అటువంటి వారు ఓటు నమోదు చేసుకునేందుకు ప్రస్తుతం అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్. ఎన్‌సిసి 16 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమవద్ద ఫారం -6కు సంబంధించి 1300 ఓట్లు మాత్రమే పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే చెకోపోస్టులు ఏర్పాటు చేశామన్నారు. రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రూ.50వేలకు మించి డబ్బులు తీసుకెళ్లాలంటే అందుకు సంబంధించి పూర్తి వివరాలు ఉండాలన్నారు. లేకపోతే సీజ్ చేస్తామన్నారు. ప్రస్తుతం సభలు, ర్యాలీలు నిర్వహించాలంటే అనుమతి ఉండాలన్నారు. ఎక్స్‌పెండించర్ నోడల్ అధికారి సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారమే ఖర్చులు పెట్టాలని, ప్రతీరోజూ ఆ ఖర్చుల వివరాలు కార్యాలయంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో తహశీలార్ విజయశ్రీ, ఎక్స్‌పెండించర్ నోడల్ అధికారి లక్ష్మీరెడ్డి, ఎంపిడిఒ శ్రీరామాంజనేయులు, వైసిపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, తదితర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నేడు 'విజయ సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి-ఉదయగిరి : సచివాలయం-5 పరిధిలో జరిగే విజయసంకల్ప యాత్రను ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర విజయ వంతంగా కొనసాగుతున్న తరుణంలో వింజమూరు మండల పరిధిలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం-5 పరిధిలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బొమ్మరాజు చెరువు, బిసి కాలనీ, జైభీమ్ నగర్, సుజాతనగర్, జి.బి.కె.ఆర్ ఎస్‌టి కాలనీలో విజయ సంకల్పయాత్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండలంలోని జెడ్‌పిటిసి, ఎంపిపి, సొసైటీ ఛైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు కండ్రిక గ్రామసర్పంచ్ గుర్రం మాధవి, భర్త తిరుపాల్‌తోపాటు మాదాల కృష్ణయ్య, పొలిమేర మస్తాన్ రెడ్డి, మూలి రమణారెడ్డి, ఉండ్యాల శ్రీనివాసులు రెడ్డి, మేకపాటి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి తిరుపతిరావు, నాగినేని పవన్ కుమార్, వీరితోపాటు మరో 45కుటుంబాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం నెల్లూరులోని ఆనం నివాసంలో టిడిపిలో చేరారు. వీరందరికీ మాజీ మంత్రి, ఆత్మకూరు టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరు మండల నాయకులు పుట్టం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.




ఎంఎల్‌ఎ ఆనం సమక్షంలో చేరికలు

'ఉదయగిరి' అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ఎంఎల్‌ఎగా గెలిపించాలంటూ నియోజక వర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందరికీ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. సోమవారం జలదంకి మండలంలోని కృష్ణాపాడు, సోమవరప్పాడు, బోయలపాడు గ్రామాలలో వైసిపి విజయ సంకల్ప యాత్ర నాయకులు చేవూరు శ్రీనివాసులరెడ్డి, గోపాల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మేకపాటికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కులమత పార్టీలకు అతీతంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా అయితేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి ప్రజల సంక్షేమం జగనన్నకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ జలదంకి మండల రైతంగంలో సంతోషాలు నింపిన మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమశిల జలాలు కేటాయించడంలో రాజగోపాల్ రెడ్డి చేసిన కృషిని జలదంకి మండల రైతాంగం ఎప్పటికీ గుర్తించుకుంటుందని అలాంటి రాజన్న ఎంఎల్‌ఎ అయితేనే ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీలకు అతీతంగా మండల రైతాంగం ప్రజలు వైసిపికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దేవరపాటి రఘురాం రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్క మదన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ జనరల్ సెక్రెటరీ రావి ప్రసాద్‌నాయుడు, ఎస్‌సిసెల్ మండల అధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర, సర్పంచులు తమ్మినేని సతీష్ బాబు, బోడిమల్ల కృష్ణారెడ్డి, ఎంపిటిసి వాసుపల్లి లీలావతి, మాజీ సొసైటీ అధ్యక్షులు గుర్రం జగ్గయ్య నాయుడు, నాయకులు గుమ్మిడి రమేష్, కె.భాస్కర్ రెడ్డి, బడే.వినయ్, ఎస్.కె.ఆయుషా, చేరెడ్డి మస్తాన్ రెడ్డి, బిజ్జం ఎరుకల రెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, సురే శేషారెడ్డి, గుమ్మలంపాటి కళ్యాణ్, గోసు మధు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వ్యక్తిగత దూషణలు సరికావు

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి విజయం ఖాయం కావడంతోనే ఆయనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, విమర్శలు సరికావు అని టిడిపి నేతలు పేర్కొన్నారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఏ ఎన్నికల్లో కూడా వారి సొంత బూత్‌లో మెజారిటీ తెచ్చుకోలేని వాళ్ళు, వలస పక్షులు క్రిష్ణారెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. వైసిపి మొత్తం విధ్వంసక పాలన కాదా అని ప్రశ్నించారు. కావలిలో ఎన్‌టిఆర్ విగ్రహం కూల్చింది అమృత్ పథకం పైలాన్ కూల్చింది వైసిపి ప్రభుత్వంలో కాదా అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరిగింది వాస్తవం కాదా అన్నారు. 42 ఏళ్లుగా క్రిష్ణారెడ్డి స్నేహితుడని చెప్పుకునే అన్నపూర్ణ శ్రీను టిడిపిలో క్రిష్ణారెడ్డికి టికెట్ రాగానే చెడ్డవాడు అయ్యాడా అని ప్రశ్నించారు. ప్రజాహితంగా ఎన్నికలు జరగాలని, టిడిపి శ్రేణుల్లో నైతిక స్ఫూర్తిని నింపుతూ కొంత జోష్ చూపడం క్రిష్ణారెడ్డి చేసిన తప్పా అని అన్నారు. వైసిపి నాయకులు అక్రమాస్తులు సంపాదించుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి జోలికొస్తే సహించమన్నారు. ఎవరిని తరిమికొట్టాలో, ఎవరిని ఆదరించాలో.. ప్రజలు సిద్ధమై పోయి ఉన్నారన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాలగురుస్వామి, టిడిపి సీనియర్ నాయకులు చవల రామకృష్ణ, ఎస్‌సిసెల్ నియోజక వర్గ అధ్యక్షుడు దావులూరి దేవకుమార్, మాల మహానాడు నాయకులు ఎల్లంటి వెంకటేశ్వర్లు, నాయకులు తిరువీధి ప్రసాద్, ఎస్‌సిసెల్ రాష్ట్ర సెక్రటరీ ఆత్మకూరు నాగరాజు, పోతుగంటి శ్రీకాంత్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర మైనారిటీసెల్ సెక్రటరీ షేక్ మస్తాన్, బిసిసెల్ పట్టణ అధ్యక్షుడు గుండ్లపల్లి శివాజీ, నియోజకవర్గం అధ్యక్షులు కోట రమేష్, బిసిసెల్ పట్టణ జనరల్ సెక్రెటరీ ఏటూరి శివకుమార్, ఎస్‌సిసెల్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ వల్లూరి వెంకట కిరణ్ కుమార్, బొమ్మ శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు



ప్రశాంతిరెడ్డిని కలిసిన మేకపాటి

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి కోవూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రశాంతి రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కోవూరు ఎంఎల్‌ఎగా పోటీ చేసే అవకాశం రావడంతో ఆమెకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబపై నమ్మకం ఉంచి తనను ఈ ప్రాంతానికి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషదాయకమని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయనని ఎంఎల్‌ఎగా గెలిచి ఘన విజయాన్ని కానుకగా ఇస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కావలి



నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జై భారత్ నేషనల్ పార్టీ కావలి నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి నరేంద్ర ముప్పసాని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం ముసునూరు గ్రామంలోని ప్రతి ఇంటికి, చిరు వ్యాపారులకు, వ్యవసాయ కూలీలకు జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను వారికి వివరించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోగా, అక్కడ మంచినీరు రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు, వ్యవసాయ భూమి సమస్యలు ఉన్నాయని ప్రజలు తెలియజేశారు. నరేంద్ర ముప్పసాని స్పందించి సమస్యల పరిష్కారం కోసం మీ తరుపున పోరాటం చేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా తోడుగా ఉంటానని ప్రజలు తెలియజేశారు. కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ తెలంగాణ యువజన అధ్యక్షుడు సిద్ధు, వారి టీమ్ పాల్గొన్నారు.

నేడు సిపిఎం మండల సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సిపిఎం మండల సమావేశం ఉంటుందని సిపిఎం మండల మండల నాయకులు మంగళ పుల్లయ్య, అన్వర్‌బాషా తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య హాజరుకానున్నట్లు వారు తెలియజేశారు. కనుక మండల గ్రామశాఖ కార్యదర్శులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

శిక్షణ పొందిన వారికి పరీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

పిఎం విశ్వకర్మ ట్రైనింగ్‌లో శిక్షణ పొందిన వారికి సోమవారం నిర్వాహకులు ఫైనల్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కావలి రోడ్డు సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ఏర్పాటు చేయబడిన నాక్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఉచిత శిక్షణ సంస్థలో శిక్షణ పొందిన టైలరింగ్, ధోబి మేశాన్ తాపీ పని వారికి ఆరు రోజుల ఉచిత శిక్షణ అనంతరం 6వ రోజు ఫైనల్ అసెస్మెంట్ నిర్వహించారు. ఈ అసెస్మెంట్‌ను మాస్టర్ అసెసర్స్ నెల్లూరు ఎఎస్‌పేట నార్త్ నుండి వచ్చారని రిటర్న్ టెస్ట్ వైవా ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించి వారికి మార్కులను కేటాయించడం జరిగిందన్నారు. తరువాత బ్యాచుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సెంటర్ ఎస్‌పిఒసి ప్రకాష్ లక్కినేని, టైలరింగ్ అసెసర్ సిహెచ్ ప్రతిభ, ట్రైనర్లు సురేష్, సూరిబాబు, కొమ్మలపాటి ప్రతిమ పాల్గొన్నారు.



అసెస్‌మెంట్‌లో పాల్గొన్న మహిళలు

అమరా విజయలక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య, వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం అమరా విజయ లక్ష్మిని ఆమె స్వగృహంలో ఆర్య వైశ్య మహిళలు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి విజయలక్ష్మి కృషి చేసి, మరెన్నో పదవులను అలంకరించాలని వారు ఆశీర్వదించారు. అనుమాలశెట్టి వాసవి, వాయుగండ్ల స్వర్ణ, తటవర్తి మాధురి, అమరా మాధవి, పబ్బిశెట్టి రాధా, నల్లూరు లక్ష్మి, వేముల వెంకట జ్యోష్ణ, వేముల వెంకట లక్ష్మి, ఆకాంక్షలు పాల్గొన్నారు.



100శాతం ఉత్తీర్ణమే లక్ష్యం

ప్రజాశక్తి-అనంతసాగరం : పదవ తరగతి పరీక్షల్లో అనంతసాగరం బాలుర సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధిస్తారని బిసి సంక్షేమ అధికారి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేకంగా శిక్షణ నిర్వహించి బాగా చదివిస్తున్నామన్నారు. గతంలో రాష్ట్రస్థాయిలోనే అనంతసాగరం సంక్షేమ వసతిగృహం విద్యార్థులు ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈసారి కూడా ర్యాంకులు వస్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ పదిరోజులు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుపై అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో బోధిస్తున్నట్లు వివరించారు.

చేజర్లలో 'విజయీభవ యాత్ర'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమాన్ని, అభివృద్ధిని అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో ప్రజలందరీ మద్దతుతో వైసిపి మళ్లీ ప్రభంజనం సష్టిస్తుందని ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర సోమవారం చేజర్ల మండలం పాడేరు, బీవీకండ్రిక, సీవీకండ్రిక, చిత్తలూరు గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎంఎల్‌ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. విజయీభవయాత్రలో సాగిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన అభివృద్ధి పనులను వివరించేందుకు విజయీభవ యాత్రను కొనసాగిస్తున్నామన్నారు. పాడేరు గ్రామంలో జరిగిన విజయీభవ యాత్రలో ఎంఎల్‌ఎ మేకపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో డిబిటి, నాన్ డిబిటి పథకాల కింద రూ.8.97 కోట్ల వరకు ప్రజలకు అందజేసినట్లు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.7 లక్షలు అభివద్ధి పనులకు అందజేశామని, 159మంది రైతుల భూసమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. 16బోర్లు ఏర్పాటుకు రూ.28లక్షలు అందజేశామన్నారు. జగనన్న లే అవుట్లకు రూ.25 లక్షలు, స్వంతస్థలం కలిగిన వారికి రూ.34.8లక్షలు అందజేసినట్లు తెలిపారు. పాడేరులో నూతన దేవాలయం ఏర్పాటుకు రూ.10లక్షలు మంజూరు చేశామన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో గ్రామస్తుల కోరిన మేరకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందజేస్తామన్నారు. పాడేరు వాగు పైప్ కల్వర్టు నిర్మాణం, బోడిపాడు - పాడేరు తారురోడ్డు నిర్మాణం, చెరువు కట్ట మరమ్మతులు, ముస్లిం శ్మశానవాటిక ప్రహరీగోడ ఏర్పాటుతో పాటు సిమెంటు, గ్రావెల్ రోడ్డు, సైడు కాలువల నిర్మాణాలన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. అదేవిధంగా చిత్తలూరు పంచాయతీలో సంక్షేమాభివృద్ధికి రూ.8.76కోట్లు అందజేసినట్లు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అందజేశామని, నియోజకవర్గం లోనే అత్యధికంగా చిత్తలూరులో రెవెన్యూ సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. గ్రామంలో 358మంది రైతులకు సంబంధించి సుమారు 878 ఎకరాల్లో భూ సమస్యలను పరిష్కరించామన్నారు. ఈ గ్రామస్తులు కోరిన మేరు చెన్నకేశవస్వామి ఆలయ పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఐదేళ్ల కాలంలో సంక్షేమ అభివృద్ధిని అందించిన జగనన్న ప్రజలందరి ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. కోట్లాది రూపాయలు సంక్షేమాన్ని అందించి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత అభివృద్ధితో మార్పులు మనం కళ్ళారా చూస్తున్నామన్నారు. ప్రజలందరీ సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి 175కు 175స్థానాల్లో వైసిపిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి, సుధాకర్ రెడ్డి, పాడేరు సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



ఎంఎల్ఏ కోటంరెడ్డి సమక్షంలో టిడిపి చేరుతున్న దృశ్యం

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ పరిధిలో వైసిపి ఖాళీ అవుతుందని, జెండా పట్టుకునేందుకు కూడా మిగలరని రూరల్ ఎంఎల్ఎ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొ న్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కొండ్లపూడి గ్రామ సర్పంచ్ కుమారుడు ఏకుల చంద్ర, సర్పంచ్ కుమార్తె ఏకుల శాంత కుమారి, ఇద్దరు వార్డు సభ్యులు ఇరగా రమణయ్య, శరత్, ముఖ్యనాయకులు ఉమ్మడి రమేష్, కొత్త వెల్లంటి గ్రామానికి చెందిన చెరెడ్డి పరంధామిరెడ్డి 12, 17వ డివిజన్లకు చెందిన సురేష్ బాబు, జోగి నాగేంద్ర 3వ డివిజన్ కు చెందిన కర్నాల సుబ్బారావు వారి మిత్రబందాలు సోమవారం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపి చేరారు. వారిని శ్రీధర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. భారీ మెజారి టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

'బుర్రా'కు ఆత్మీయ స్వాగతం

ప్రజాశక్తి-ఉలవపాడు

గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడు లింగారెడ్డి మధుసూదన్ రెడ్డిని సోమవారం కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మధుసూదన్ రెడ్డి తన ఇంటి వద్ద బుర్ర మధుసూదన్ యాదవ్ ను ఆప్యాయతగా పలకరించి ఆత్మీయ స్వాగతం తెలిపారు. మాజీ సర్పంచులు పరంధామ రెడ్డి, కష్ణారావు, సుబ్బారావు, పోకురి వినయ్, దాచూరి వెంక రెడ్డి, కోటారెడ్డి, పా లేటి బ్రహ్మయ్య, ఆవుల యానాది, నాంచార్లు, సవరం వెంకటేశ్వర్లు, దారశీను, వలిసాహెబ్, వెంకటరమణారెడ్డి ,ఆశీర్వాదం, చినిగి వెంకటేశ్వర్లు, సావరం శీను, గొల్లబోతు కష్ణారావు, చేజర్ల వెంకటరెడ్డి, పద్మనాభ రెడ్డి ఉన్నారు



కరేడులో మధురెడ్డిని కలిసిన 'బుర్రా'

బసిరెడ్డి పాలెం వాసుల భరోసా

బుర్రాకు అండగా నిలుస్తామని గుడ్లూరు మండల బసిరెడ్డి పాలెం పంచాయతీ నాయకులు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కు భరోసా ఇచ్చారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాల యంలో కలిసిన నాయకులతో బుర్రా మధు సూదన్ యాదవ్ మాటా డారు. బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వం ను బలపరుస్తూ సర్పంచి ఎండ్లూరి డేవిడ్, ఉప సర్పంచి విఠల్ వైసిపి నేతలు నరాల మాల్యాద్రి రెడ్డి, నరాల మాలకొండా రెడ్డి, వై శివరామిరెడ్డి, డి. నర్సిరెడ్డి, యన్.మాల్యాద్రి రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, సుధాకర్, మల్లి ఖార్జునరావు, పాపిరెడ్డి,వెంకట కష్ణ తదితరులు పాల్గొన్నారు.

'క్లీన్ అండ్ గ్రీన్'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులు గౌరవరం గ్రామంలో 7రోజులు పాటు స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెఎన్‌టియుఎ అనంతపురం వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గుడి చుట్టూరు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.



శుభ్రం చేస్తున్న విద్యార్థులు

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక, అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరి, సచివాలయం సిబ్బంది, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

16వ డివిజన్‌లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ



నారాయణను సన్మానిస్తున్న దృశ్యం

రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపిని ఆదరించాలని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 16వ డివిజన్‌లో బాబు షఉరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం సోమవారం ఆయన నిర్వహించారు. డివిజన్ నాయకులు, కార్య కర్తలు, ప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా ప్రతి పేదవాడి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాలన్న నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరముందన్నారు.



'ప్రజా సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో ప్రజాసంకల్ప యాత్రలో సోమవారంఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు మండల వాసులు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శ్రేయస్సు కోసం వైసిపిని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. పేదలకు మేలు జరగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రంలోని అన్నిప్రాంతాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌కు ప్రత్యేక విజన్ ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

'పది' పరీక్షలు ప్రారంభం

పది పరీక్షలు ప్రశాంతం..

- 777 మందికి గాను 749 మంది హాజరు.

- 28 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని ఎంఇఒలు నజీర్ భాషా, చలపతిరావు తెలిపారు. ఆత్మకూరు మండలంలోని ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఐదు పోలింగ్ కేంద్రాలలో 777మందికి గానూ 749మంది పరీక్ష కేంద్రానికి హాజరయ్యారు. 28మంది గైర్హాజరయ్యారు. గవర్నమెంట్ బాలికోన్నత పాఠశాలలో 143 మందికి గానూ 137మంది హాజరు కాగా, 6 మంది గైర్హాజరయ్యారు. సెయింట్ మేరీ స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 201 మందికి గానూ 194 మంది హాజరు కాగా, 7 మంది గైర్హాజరయ్యారు. గవర్నమెంట్ హైస్కూల్ 204 మందికి గానూ 199 మంది హాజరు కాగా, ఐదుగురు గైర్హాజరయ్యారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో 124 మంది గానూ 120 మంది హాజరు కాగా నలుగురు గైరహాజరయ్యారు. శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 105మంది గానూ 99మంది హాజరయ్యారు. ఆరుగురు గైర్హాజరైనట్లు ఎంఇఒలు తెలియజేశారు. పరీక్షల సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బిక్ష్వల్, ఎంఇఒలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

ప్రజాశక్తి-సంగంలోని జెడ్‌పి హైస్కూల్, గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు అర్ధగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని గదుల నంబర్లు చూసుకుని, పరీక్షా కేంద్రంలోకి వెళ్లారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా పోలీసులు తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల, అనంతసాగరం, రేవూరు పరీక్ష కేంద్రాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 390మంది పైగా పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద నీటి సదుపాయం, వైద్య సదుపాయం కల్పించారు. అనంతసాగరం, సోమశిల పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.


ప్రజాశక్తి-కోవూరు : పదవ తరగతి పరీక్షలు ప్రారంభం రోజు కావడంతో అన్ని కేంద్రాల వద్ద విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల హడావిడి కూడా ఎకుకవగా కానవచ్చింది. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. ప్రతి పరీక్షా కేంద్రం ప్రాంగణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఒఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉన్నారు. కోవూరు మండలంలోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్, బాలికోన్నత పాఠశాల, జెబిఆర్ ప్రభుత్వ పాఠశాల సెయింట్ పాల్స్ పాఠశాల, వశిష్ట పాఠశాల, ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం ఐదు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం ఈ పరీక్షలకు 816 మంది హాజరు కావాల్సి ఉండగా 879 మాత్రమే హాజరయ్యారు. 37 మంది ఈ పరీక్షకు హాజరు కాకపోవడం గమనార్హం.

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రమైన జలదంకిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ సాయి జూనియర్ కళాశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. జిల్లా పరిషత్ పాఠశాలలో 166 మందికి గానూ 136 మంది పరీక్షలు రాశారు. 30 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శ్రీ సాయి జూనియర్ కళాశాలలో 249 మందికి గానూ 242 మంది పరీక్షలు రాశారు. ఏడుగురు గైర్హాజరయ్యారు.



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : పదవ తరగతి పరీక్షలు సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ రెండు పరీక్ష కేంద్రాల్లో 299మంది విద్యార్థులకు గానూ 288మంది విద్యార్థులు హాజరు కాగా 16మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8గంటలకే చేరుకున్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల పోలీస్ బందోబస్తును కట్టుదిట్టం చేశారు.



టిపిగూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మండలంలోని తోటపల్లి గూడూరు, చెన్నపల్లిపాలెం, చిన్నచెరుకూరు లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు తోటపల్లిగూడూరు హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 158 మంది విద్యార్థులకుగాను 152 మంది హాజరైనట్లు ఎంఇఒ చెప్పారు. చెన్నపల్లెపాలెం పరీక్ష కేంద్రంలో 221 మంది విద్యార్థులకు గాను 210, చిన్నచెరుకూరు హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 184 మందికి గాను 179 మంది విద్యార్థులు హాజరైనట్లు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఎటువంటి అవాంఛనియ సంఘటనలకు, మాస్ కాపియింగ్ కు అవకాశం లేకుండా మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.